రోడ్ షో గ్రాండ్ సక్సెస్

ప్రజలకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్సీ కవిత

కార్యకర్తలతో కలిసి నృత్యం చేస్తున్న బీఆర్ఎస్ రాష్ట్ర నేత రమణారావు

పెగడపల్లి, నవంబర్ 19: మండల కేంద్రంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో నిర్వహించిన రోడ్డుషో విజయవంతమైంది. బీఆర్ఎస్ పార్టీ ధర్మపురి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు మద్దతుగా నిర్వహించిన రోడ్ షోకు కవిత హాజరయ్యారు. స్థానిక పోలీస్ స్టేషన్ నుంచి ప్రారంభమైన రోడ్ షో కిలోమీటర్ మేర కొనసాగుతూ బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ చౌరస్తా వరకు చేరుకుంది. ధర్మపురి బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి ఈశ్వర్, పెద్దపల్లి ఎంపీ వెంకటేశ్ నేత, జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంతతో కలిసి కవిత రోడ్‌షో చేపట్టారు. వేలాది మంది మహిళలు, బీఆర్ఎస్ శ్రేణులు, అభిమానులు, ప్రజలు తరలివచ్చారు. కవితకు అడుగడుగునా ప్రజలు నీరాజనం పలుకగా, మహిళలు బోనాలు, బతుకమ్మలు, మంగళహారతులతో ఘన స్వాగతం పలికారు. ప్రజలను ముఖ్యం గా మహిళలను ఉత్సాహపరుస్తూ కవిత ప్రసంగం కొనసాగింది. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, మళ్లీ అధికారం ఇస్తే చేపట్టే పనులపై వివరిస్తూనే, కాంగ్రెస్, బీజేపీ వల్ల జరిగే నష్టాలపై ప్రజలకు కళ్లకు కట్టినట్లు వివరించారు. పెగడపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన కవిత రోడ్‌షో విజయవంతం కావడంతో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఫుల్ జోష్‌తో ఉన్నారు. మంత్రి ఈశ్వర్ భారీ మెజార్టీతో గెలుస్తాడని వారు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

వెల్గటూర్: కిషన్‌రావుపేటలో ఇంటింటా ప్రచారం చేస్తున్న కొప్పుల స్నేహలత

ధర్మపురి: ప్రచారం నిర్వహిస్తున్న కార్యకర్తలు.

కొప్పులను భారీ మెజార్టీతో గెలిపించండి

- అభివృద్ధి చేసేటోళ్లకే అవరాశమివ్వండి
- కారు గుర్తుకే ఓటెయ్యండి
- గ్రామాల్లో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకుల ప్రచారం

వెల్గటూర్: ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కొప్పుల స్నేహలత

ధర్మపురి/ధర్మపురి రూరల్, నవంబర్ 19: రానున్న ఎన్నికల్లో కారు గుర్తుకే ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థి ఈశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపిద్దామని బీఆర్ఎస్ నాయకులు కోరారు. ఆదివారం పట్టణంలోని పలు వార్డుల్లో, మండలంలోని పలు గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో డీసీఎమ్మెస్ చైర్మన్ డాక్టర్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, జడ్పీటీసీ అరుణ, ఎంపీపీ చిట్టిబాబు, మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తెమ్మ, ఏఎంసీ చైర్మన్ అయ్యోరి రాజేశ్‌కుమార్, వైస్ చైర్మన్ అక్కనపల్లి సునీల్‌కుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్ ఇందారపు రామన్న, కౌన్సిలర్లు వేణు, అశోక్, యూనస్, అనంతుల విజయలక్ష్మి-లక్ష్మణ్, వొడ్నాల ఉమాలక్ష్మి-మల్లేశం, పురాణపు కిరణ్మయి-సాంబమూర్తి, తరాల కార్తీక్, కో ఆప్షన్ సభ్యులు అలీం, వసంత్, నాయకులు సంగి శేఖర్, ఇనుగంటి వెంకటేశ్వరరావు, భారతపు మంజుల-గుండయ్య, గడ్డం బాలరాజు, కాశెట్టి విజయ్, హరిబాబు తదితరులున్నారు..

వెల్గటూర్, నవంబర్ 19: కిషన్‌రావుపేటలో కొప్పుల ఈశ్వర్ సతీమణి స్నేహలత, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పొనుగోటి విజయరంగారావు ఆధ్వర్యంలో నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని మహిళలు పెద్ద ఎత్తున బతుకమ్మలు, కోలాటలతో స్వాగతం పలికారు. అనంతరం తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన పథకాలు, మ్యానిఫెస్టోను వివరిస్తూ కొప్పుల గెలుపు కోసం పని చేసి, మూడో సారి కేసీఆర్‌ను ముఖ్యమంత్రి కావడం ఆవశ్యకతను వివరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు బోగె రాజయ్య, సర్పంచ్ మేర్గు కొమురయ్య, ఉప సర్పంచ్ పూదరి రాజేందర్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు కుమ్మరి వెంకటేశ్, నాయకులు గంగుల అశోక్, గంగుల నగేశ్, అల్లె వెంకటేశ్, ఇప్పల రాజ్‌కుమార్, బైకని రవీందర్, అల్లూనూరి సతీశ్, కల్లు నారాయణ, పులి ఎల్లయ్య, తరాల్ల తిరుపతి, గౌరి తిరుపతి, తరాల్ల చంద్రయ్య, తరాల్ల ఈరవ్వ, మోకెనపల్లి బాబు, తాళ్లపల్లి సత్యనారాయణ, తరాల్ల శివ, కల్లు ప్రశాంత్, డాంక ప్రవీణ్, గంధం నాగరాజు, మోకెనపల్లి శంకరయ్య, మేరుగు కుమార్, మోకెనపల్లి సాగర్, మల్లేశ్, సల్లూరి మల్లేశ్, ఇంజపురి అనిల్, మోకెనపల్లి రాజు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ధర్మపురి : ప్రచారం నిర్వహిస్తున్న జడ్పీటీసీ

ధర్మపురిలో ప్రచారం నిర్వహిస్తున్న మంత్రి ఈశ్వర్ కూతురు నందిని

ప్లీజ్.. మా నాన్నను మరోసారి ఆశీర్వదించండి

- ఆయన ధ్యాస ఎప్పుడూ ధర్మపురి అభివృద్ధి పైనే
- కొప్పుల ఈశ్వర్ కూతురు నందిని విస్తృత ప్రచారం

ధర్మపురి, నవంబర్ 19: ధర్మపురిలో బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి ఈశ్వర్ కూతురు నందిని తనదైన శైలిలో ప్రచారంలో దూసుకెళ్తున్నారు. మా డాడీని మరోసారి ఆశీర్వదించండి అంటూ ఓటర్లను విజ్ఞప్తి చేస్తున్నారు. ఆదివారం పలు వార్డులో ప్రచారం నిర్వహిస్తూ మంత్రి ఈశ్వర్ చేసిన అభివృద్ధి పనులతో పాటు ఎల్ఎమ్ కొప్పుల ట్రస్ట్ ద్వారా చేసిన సేవా కార్యక్రమాలను వివరించారు. ట్రస్ట్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలను చేస్తున్నారని ప్రజలకు గుర్తుచేశారు. రానున్న ఎన్నికల్లో కారు గుర్తు పైనే ఓటు వేసి ఈశ్వర్‌ను గెలిపించాలని అభ్యర్థించారు..

వైభవంగా కొనసాగుతున్న గోదావరి హారతి

గోదావరి నదికి హారతినిస్తున్న భక్తులు, దేవస్థాన సిబ్బంది

ధర్మపురి, నవంబర్ 19: కార్తీక మాసం సందర్భంగా ధర్మపురిలో ఆరు రోజులుగా గోదావరి హారతి కార్యక్రమం వైభవంగా కొనసాగుతున్నది. ఆరో రోజైన ఆదివారం లక్ష్మీనర్సింహస్వామివారి ఆలయం నుంచి సాయంత్రం దేవస్థాన సిబ్బంది మేళతాళాలతో గోదావరి నది వద్దకు చేరుకున్నారు. గోదావరి ఒడ్డున నదీమా తల్లికి పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల అనంతరం గోదావరికి భక్తిశ్రద్ధలతో హారతినిచ్చారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని గోదావరిలో కార్తీక దీపాలను వదిలి భక్తి ప్రవత్తులను చాటుకున్నారు. కార్యక్రమంలో దేవస్థానం ఈవో సంకటాల శ్రీనివాస్, రెనొవేషన్ కమిటీ సభ్యుడు ఇందారపు రామన్న, వేద పండితులు బొజ్జ రమేశ్ శర్మ, ముత్యాల శర్మ, పాలెపు ప్రవీణ్‌కుమార్‌శర్మ, సూపరింటెండెంట్ ద్యావళ్ల కిరణ్‌కుమార్, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, ఉప ప్రధానార్చకుడు నేరెళ్ల శ్రీనివాసాచారి, ముఖ్య అర్చకుడు నంబి శ్రీనివాసాచార్యులు, అభిషేకం పురోహితులు బొజ్జ సంతోష్‌కుమార్, సంపత్‌కుమార్, రాజగోపాల్, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

కష్టపడి చదవండి... అండగా నిలుస్తా

బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల

కోరుట్ల రూరల్, నవంబర్ 19 : కోరుట్ల మండలంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల కిషన్‌రావుపల్లెలో విద్యార్థినులను ఆప్యాయంగా పలుకరించారు. ఈ సందర్భంగా వారు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కష్టపడి చదివితే ఐటీ రంగంలో మంచి ఉద్యోగాలు పొందవచ్చునని, నియోజకవర్గంలో కార్పొరేట్ ఐటీ హబ్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రానున్న కాలంలో ఐటీ శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు సహకారంతో మరిన్ని కంపెనీలు నియోజకవర్గానికి తీసుకొస్తానని విద్యార్థినులకు భరోసా కల్పించారు. కాగా మొదటి సారి ఓటు హక్కు వచ్చిన విద్యార్థినులు కారు గుర్తుకు ఓటేసి మరోసారి సీఎంగా కేసీఆర్‌నే గెలిపించుకొని, డాక్టర్ సంజయన్నకే మా ఓటు వేస్తామన్నారు.

విద్యార్థినులతో మాట్లాడుతున్న సంజయ్ కల్వకుంట్ల